# చక్రిపురం డివిజన్ 16గా కొనసాగించాలంటూ ఉప్పల్ ఎమ్మెల్యేను కలిసిన కాలనీ వెలేఫేర్ అసోసియేషన్



కాప్రా , ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి ని చక్రిపురం కాలనీ వెలేఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజనలో భాగంగా చక్రిపురం ప్రాంతాన్ని డివిజన్16గా ప్రభుత్వం నిర్ధారించిన విషయాన్ని ఈ సందరరేగా ఎమ్మెల్యే ద ృష్టికి తీసుకువచ్చారు. అయితే కుషాయిగూడ ప్రాంతాన్ని ప్రత్యేకంగా కుషాయిగూడ డివిజన్గా ప్రకటించాలని కోరుతూ అక్కడ ధర్నాలు జరుగుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఇప్పటికే తీసుకున్న నిర?యాన్నే కొనసాగించాలని ఎమ్మెల్యే ని కోరారు.చక్రిపురం డివిజన్16గా ఏర్పాటు చేయడం స్థానిక ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా, పరిపాలనా సౌలభ్యాన్ని ద ృష్టిలో ఉంచుకుని తీసుకున్న సరైన నిర?యమని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ నిర?యంలో ఎలాంటి మార్పులు చేయకుండా చక్రిపురం డివిజన్గా కొనసాగించాలని కోరుతూ ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు గడ్డల పాండు ముదిరాజ్, కార్యదర్శి సోమోసాని అశోక్, గౌరవ అధ్యక్షులు మొగలి రాఘవరెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు పుట్టా సహదేవ గౌడ్, కొండారెడ్డి, యాకయ్య, మైపాల్ రెడ్డి, సంతోష్ గుప్తా, మధుసూదన్ రెడ్డి, వినోద్ నాయిని రాజు, వెంకటేష్ గుప్తా, తన్నీరు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హామీ ఇస్తున్నా ఆదరించండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**- మల్కిజ్ గూడ సర్పంచ్ అభ్యర్థి గౌరారం వెంకట్ రెడ్డి**
**-ఉంగరం గుర్తుకే ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి**









యాచారం డిసెంబర్ 13 :-రంగారెడ్డి జిల్లా,యాచారం మండంలోని మల్కిజ్ గూడ గ్రామ సర్పంచ్గా తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివ ృద్ధి పథంలో నడిపిస్తానని సర్పంచ్ అభ్యర్థి గౌరారం వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం గ్రామంలో ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించి ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు.గ్రామంలో ఇంటింటి ప్రచారానికి వెళ్ళినప్పుడు ప్రజలందరూ సానుకూలంగా స్పందిస్తున్నారని, అధిక మెజారిటీతో గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు.గ్రామ అభివ ృద్ధి కోసం మీ ముందుకు వచ్చానని,నిస్వార్ధంగా గ్రామ అభివ ృద్ధి కోసం క ృషి చేస్తానని తెలిపారు.నిరుపేద కుటుంబంలో పుట్టిన తనకు సేవ చేసే భాగ్యం కలిపిస్తే ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు.గతంలో తమ బాపు గ్రామ అభివ ృద్ధికి ఎంతో సేవ చేశాడని గుర్తు చేశారు.తనకు ప్రజా సేవ చేయాలని తపన ఉందని గ్రామస్తులు అలోచించి ఓటు వేయాలని సూచించారు.తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే గ్రామ ప్రజలందరికీ అందుబాటులో ఉండి,గ్రామ అభివ ృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతానని తెలిపారు.

# ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా నూతన డివిజన్లు

**- పటాన్చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం..**
**- జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర?న్ ను కోరిన ఎమ్మెల్యే.**



పటాన్చెరు డిసెంబర్ 13 (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి
పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని జిహెచ్ఎంసి డివిజన్ల విభజన ప్రక్రియను జనాభా మరియు ఓటర్ల ప్రాతిపదికన చేపట్టాలని.. పటాన్చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని బల్దియా కమిషనర్ ఆర్ వి కర?న్ ను పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని బల్దియా కార్యాలయంలో కమిషనర్ ని కలిసి నూతన డివిజన్ల ఏర్పాటుపై అభ్యంతరాలను నివేదిక రూపంలో అందించారు. ఈ సందరరేగా ప్రజలు, పుర ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన అభ్యంతరాలను, సలహాలను కమిషనర్ కు వివరించారు. ప్రధానంగా అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో లక్ష 20 వేలకు పైగా ఓటర్లు, రెండు లక్షల జనాభా నివసిస్తుందని తెలిపారు. పాత అమీన్పూర్ మండలం, అమీన్పూర్ మున్సిపల్ కలిపి కేవలం రెండు డివిజన్లు మాత్రమే ఏర్పాటు చేశారని.. పరిపాలన వికేంద్రీకరణ, సౌలభ్యం కోసం కిష్టారెడ్డిపేట, బీరంగూడ, అమీన్పూర్, పిజిఆర్ కాలనీల పేరిట 30 వేల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో తెల్లాపూర్, ముత్తంగి డివిజన్లు ఏర్పాటు చేశారని.. వీటి పరిధిలో గల రెండు పడక గదుల ఇళ్ళ సముదాయాల ఓటర్లకు అనుగుణంగా నాలుగు డివిజన్లు అనగా తెల్లాపూర్, వెలిమల, కొల్లూరు, ముత్తంగి పేరుతో నాలుగు డివిజన్లు ఏర్పాటు చేయాలని కోరారు. తెల్లాపూర్ పరిధిలోని 450 గ ృహాలు ప్రస్తుతం భారతీ నగర్ డివిజన్ పరిధిలో ఉన్నాయని.. వీటిని తిరిగి తెల్లాపూర్ డివిజన్లో కలపాలని కోరారు. ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు అందుబాటులో ఉండే విధంగా పటాన్చెరు కేంద్రంగా జోనల్ కార్యాలయం సైతం ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్.. అభ్యంతరాలను, సలహాలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.

# కాటా శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా






సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ జీహెచ్ఎంసీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం అమీన్పూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరగగా, బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్ చేతుల మీదుగా కాట అభిమానులు, కె ఎస్ జి యువసేన సభ్యులు, పార్టీ కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందరరేగా నాయకులు మాట్లాడుతూ పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాటా శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నామని తెలిపారు. భగవంతుని ఆశీస్సులతో ఆయన అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఎల్లవేళలా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.అలాగే రాబోయే రోజుల్లో కాటా శ్రీనివాస్ గౌడ్ మరింత ఉన్నతమైన పదవులు అధిరోహించి, పటాన్చెరు నియోజకవర్గాన్ని అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరుతూ, ఆయనకు భగవంతుని దీవెనలు ఎల్లవేళలా ఉండాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మున్న ,మన్నే రవీందర్, రమేష్ యాదవ్, బిక్షపతి, చంద్రశేఖర్, మల్లేష్ ,ఈశ్వర్ రెడ్డి,లక్ష్మీకాంత్ పంతులు,మహేష్,శ్రీకాంత్ యాదవ్,శ్రీనివాస్,చుక్క రెడ్డి,సుదర్శన్,సింగ్, కి స్ జి యువసేన సభ్యులు ,కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అయితే మానే.. పోతే పోనీ



అప్పట్లో మా ఇంటికి దగ్గర్లో ఒక వ్యాపారస్తుల కుటుంబం ఉండేది. వాళ్లు చాలా సాత్వికులు. ఆయన ఏదో రైస్ మిల్లులో గుమాస్తాగా పనిచేసేవాడు. ఇంటాయన తల్లితోపాటు ఆ దంపతులకు ముగ్గురు మగపిల్లలు. ఆ పెద్దావిడతో మా నానమ్మకు దోస్తానా ఉండేది.

ఆ పిల్లలు రోజూకరు తెల్లారి లేవగానే మా ఇంటికొచ్చేవారు. “ఏందిర పిలగా?” అనేది నానమ్మ దర్వాజాలోనే. సింహద్వారం దగ్గరే సైన్యాధ్యక్షుడు ఎదురైనట్టు ఫీలై.. ఆ పిల్లగాడు మెలికలు తిరిగిపోయి తలుపును వేలితో గీకుతూ నిలబడేవాడు. అటుగా అమ్మ వస్తే నయమే గానీ, లేకపోతే ఎందుకొచ్చాడో చెప్పేవాడే కాదు. ఒకవేళ పదేపదే అడిగితే.. “మామ్మ గిత్తత్త చాయ్ పత్త పెట్టుమన్నది. మళ్ల తెచ్చినంక పెడతదట” అనేవాడు వెనుకనుంచి ఓ చిన్న గిన్నె తీస్తూ. “ఆ.. ఎన్నిసార్లు మళ్ల పెట్టిన్రు? గిట్ల తీస్కపోవుడే గాని!” అనేది నానమ్మ. ఇంతలో అటుగా నాన్న వస్తే ఆ పిల్లగాడి మొహం చీకట్లో దీపంలాగ వెలిగిపోయేది. ఏం కావాలో తెలుసుకుని “ఏదో కొంత పెట్టి పంపరాదుండి, చిన్న పిల్లగానితోటి ఏంది?” అని తేల్చేసేవాడు నాన్న. ఇంతలోపే అమ్మ వేరే గిన్నెతో టీపొడి తెచ్చి ఆ పిల్లగాడి గిన్నెలో నింపి పంపేది.

“అంటరు గాని, మళ్ల తేరూ, పెట్టరు! గంత మాత్రానికి గిన్నెనిండ కొప్పురంగ పెట్టుడు ఎందుకు? తలగొట్టి పెట్టక!” అని అమ్మతో గులిగేది నానమ్మ. కొప్పురంగ అంటే గోపురంలాగానేమో అనుకుంటా!ఆ పిల్లలు ఓరోజు నూనె పావు పట్టుకుని వచ్చి నూనె అనీ, మరో రోజు పంచదార అనీ ప్రతిరోజూ వస్తూనే ఉండేవారు. నానమ్మ మాత్రం “ఇవాళ ఆ పిలగాడు ఒస్తే ‘లేదు’ అనాలే! ఎవ్వి తీస్కపోయినా మళ్లా ఇచ్చుడే లేదు” అని ముందే ప్లాన్ వేసేది గానీ, నాన్న వింటే మటుకు.. “ఏ.. ఉంటె పెట్టాలె, లేకపోతెనే లేదనాలె గానీ.. ఉండి లేదనుడు ఎందుకు? పోతె పోనీ తియ్యి! ఎవరికేది చెందాల్నో అది చెందుతది” అనేవాడు. పాపం వాళ్లు అడగడమే అంత దీనంగా ఉంటే.. ఇంకా వద్దనడం ఏం బాగుంటుంది? అనిపించేది మాకు.ఇక నాన్నను అడిగే వస్తువులు నాన్నను అడిగేది.“నాయినా! గిన్ని కట్టెపుల్లలు ఇయ్యరాదు, పొయ్యి కిందికి బొత్తిలకు లెవ్వు”బీ “గింత పచ్చి పల్లికాయ పెట్టరాదు, ఉడుకపెట్టుకుంటం”బీ “అయ్యా! నాలుగు మక్క కంకులు ఇయ్యరాదు, పొల్లగాండ్లకు కాల్చి ఇస్త!”.. నాన్న ఎప్పుడూ ఎవరికీ లేదనేవాడు కాదు. “ఆ.. ఎన్నిసార్లు మళ్ల పెట్టిన్రు? గిట్ల తీస్కపోవుడే గాని!” అనేది నానమ్మ. ఇంతలో అటుగా నాన్న వస్తే ఆ పిల్లగాడి మొహం చీకట్లో దీపంలాగ వెలిగిపోయేది. ఏం కావాలో తెలుసుకుని “ఏదో కొంత పెట్టి పంపరాదుండి, చిన్న పిల్లగానితోటి ఏంది?” అని తేల్చేసేవాడు నాన్న. ఇంతలోపే అమ్మ వేరే గిన్నెతో టీపొడి తెచ్చి ఆ పిల్లగాడి గిన్నెలో నింపి పంపేది.“మంచిది తియ్యమ్మా! అగో.. అక్కడ ఉన్నయి, నీకు పట్టినన్ని తీస్కపో! అయినా నువ్వేం మోస్తవ్.. సాయింత్రం జీతగాడు ఒచ్చినాక నేను పంపిస్తలే!”అనేవాడు.ఏదైనా ఎండిపోయినదో, పడిపోయేట్టో లేదా పొలానికీ, బాటకూ మధ్యలో అడ్డుగా ఉన్న చెట్టయితేనే కొట్టించేవాడు నాన్న. అలా ఎప్పుడూ మా ఇంట్లో గుట్టలుగా పేర్చిన ఎండుకట్టెలు ఉండేవి.అమ్మ అక్కడుంటే ఆమె వెళ్లిపోయాక.. “కట్టెలు గూడ మంచిగ ఎండినాక కొట్టిచ్చినవి ఇస్తరా! మనకు కూడ కావొద్దా? ఒచ్చేది వానాకాలమాయే! నిరుడంత మండని పచ్చికట్టెల మీదనే నా కండ్లు మండంగ ఒండిన. ఈ ఏడు కట్టెలు ఉన్నయనుకుంటే గిట్ల పంచిపెడతరా?” అనేది నవ్వుతూనే.“ఎహె! ఎన్నిస్తం? గా పెద్దమనిషి ఏదో మిడుకుతున్నది. గిన్నన్ని కట్టెలిస్తే ఏమైతది? పోతెబాయే!” అనేవాడు నాన్న. అంతటితో అమ్మ.. “నేనేమన్న? మీ ఇష్టం!” అనేది. అలాగని ఎప్పుడూ మేమే ఇచ్చేవాళ్లమని కాదు. చాలామంది ఆసాములు, రైతు కుటుంబాల్లో స్త్రీలు కూడా.. “ఇగోండి దొర్సానీ! మా పెరట్ల ఆనిక్కాయలు బగ్గ కాశినయి” అంటూ సొరకాయలో, చిక్కుడు, బీర, బెండ, పొట్ల.. ఇలా ఎన్నో కూరగాయలు తెచ్చిపెట్టేవారు. మగవాళ్లయితే మక్క కంకులో, పచ్చి పల్లికాయనో తెచ్చి పెట్టేవారు. వ్యవసాయం, బర్రెల పెంపకం లేని కొందరిళ్లల్లో ఆడవాళ్లు.. బియ్యం కడిగిన పసిగడుగు తెచ్చి మా పశువుల కొట్టంలో కుడితి గోలెంలో పోసి పోయేవారు. “మీ బర్రెలు మంచిగ పాలిస్తె మాకింత సల్ల దొరుకుతది” అంటూ. అలా ఇచ్చి పుచ్చుకోవడం ఊరిలో ఎక్కువగా ఉండేది.

అయితే నానమ్మ అన్నిసార్లూ ఇంత కఠినంగా ఉంటుందని అనుకుంటే పొరబాటే! ఆ పిల్లల నాయనమ్మ వస్తే మాత్రం కబుర్లు చెప్పేది. మూడ్ బాగుంటే ఆమె ఏది అడిగితే అది శాంక్షన్ చేసేది. ఇక ఆ సత్తెమ్మ కూడా వచ్చి నానమ్మ వత్తులు చేస్తుంటే పక్కన కూర్చొని ఆ వారం తాలూకూ ముచ్చట్ల వార్తావాహిని మొత్తం వినిపించి, ఆ తరువాత.. “గింత సల్ల పొయ్యవా! గింత చింతపండు పెట్టవా! గింత ఎన్నముద్ద ఉన్నదా? గిన్ని బొగ్గులున్నయా?” ఆ.. ఎన్నిసార్లు మళ్ల పెట్టిన్రు? గిట్ల తీస్కపోవుడే గాని!” అనేది నానమ్మ. ఇంతలో అటుగా నాన్న వస్తే ఆ పిల్లగాడి మొహం చీకట్లో దీపంలాగ వెలిగిపోయేది. ఏం కావాలో తెలుసుకుని “ఏదో కొంత పెట్టి పంపరాదుండి, చిన్న పిల్లగానితోటి ఏంది?” అని తేల్చేసేవాడు నాన్న. ఇంతలోపే అమ్మ వేరే గిన్నెతో టీపొడి తెచ్చి ఆ పిల్లగాడి గిన్నెలో నింపి పంపేది.“మంచిది తియ్యమ్మా! అగో.. అక్కడ ఉన్నయి, నీకు పట్టినన్ని తీస్కపో! అయినా నువ్వేం మోస్తవ్.. సాయింత్రం జీతగాడు ఒచ్చినాక నేను పంపిస్తలే!”అనేవాడు.ఏదైనా ఎండిపోయినదో, పడిపోయేట్టో లేదా పొలానికీ, బాటకూ మధ్యలో అడ్డుగా ఉన్న చెట్టయితేనే కొట్టించేవాడు నాన్న. అలా ఎప్పుడూ మా ఇంట్లో గుట్టలుగా పేర్చిన ఎండుకట్టెలు ఉండేవి.అమ్మ అక్కడుంటే ఆమె వెళ్లిపోయాక.. అని అడిగితే.. వాటిని ఆమెకు ఉదారంగా ఇస్తుండేది. తనకు ఏదైనా ఇవ్వాలనుంటే దానికోసం అమ్మను అడగాల్సి వస్తే.. “సత్తెమ్మకు గిన్నన్ని పెసళ్లు కావాల్నట. నిన్ను అడుగుమన్న!” అనేది నానమ్మ. “అయ్యో! నన్నడుగుడు ఏంది? మీరిస్తే కాదా?” అనేది అమ్మ. అయినా ఏయే విభాగాలకు ఎవరు ఇన్చార్జులో తెలుసుకుని సత్తెమ్మ కూడా ఎవరి పోర్ట్ఫోలియో ప్రకారం వాళ్లనడిగి తీసుకుపోతుండేది.అమ్మ డిపార్టుమెంటుకు సంబంధించినవి అమ్మను అడిగేది. “ఇవాళ పప్పు ఏసుకుంటం. గింతంత కందిపప్పు పెడ్తవా అమ్మా”బీ “గిన్ని నూకలుంటే పెడ్తవా.. పిండి పట్టిచ్చుకుంట”బీ “గిన్ని శనిగెలుంటే పెట్టరాదు, నీపేరు జెప్పుకొని గుడాలేసుకుంటం”బీ “మీరు వాడుకోనివి పాత చాపలు ఇస్తే పక్కకు ఏసుకొని పండుకుంటం”.. ఇట్లా ఉండేది.ఇక నాన్నను అడిగే వస్తువులు నాన్నను అడిగేది.“నాయినా! గిన్ని కట్టెపుల్లలు ఇయ్యరాదు, పొయ్యి కిందికి బొత్తిలకు లెవ్వు”బీ “గింత పచ్చి పల్లికాయ పెట్టరాదు, ఉడుకపెట్టుకుంటం”బీ “అయ్యా! నాలుగు మక్క కంకులు ఇయ్యరాదు, పొల్లగాండ్లకు కాల్చి ఇస్త!”.. నాన్న ఎప్పుడూ ఎవరికీ లేదనేవాడు కాదు. “మంచిది తియ్యమ్మా! అగో.. అక్కడ ఉన్నయి, నీకు పట్టినన్ని తీస్కపో! అయినా నువ్వేం మోస్తవ్.. సాయింత్రం జీతగాడు ఒచ్చినాక నేను పంపిస్తలే!”అనేవాడు.ఏదైనా ఎండిపోయినదో, పడిపోయేట్టో లేదా పొలానికీ, బాటకూ మధ్యలో అడ్డుగా ఉన్న చెట్టయితేనే కొట్టించేవాడు నాన్న. అలా ఎప్పుడూ మా ఇంట్లో గుట్టలుగా పేర్చిన ఎండుకట్టెలు ఉండేవి.అమ్మ అక్కడుంటే ఆమె వెళ్లిపోయాక.. “కట్టెలు గూడ మంచిగ ఎండినాక కొట్టిచ్చినవి ఇస్తరా! మనకు కూడ కావొద్దా? ఒచ్చేది వానాకాలమాయే! నిరుడంత మండని పచ్చికట్టెల మీదనే నా కండ్లు మండంగ ఒండిన. ఈ ఏడు కట్టెలు ఉన్నయనుకుంటే గిట్ల పంచిపెడతరా?” అనేది నవ్వుతూనే.“ఎహె! ఎన్నిస్తం? గా పెద్దమనిషి ఏదో మిడుకుతున్నది. గిన్నన్ని కట్టెలిస్తే ఏమైతది? పోతెబాయే!” అనేవాడు నాన్న. అంతటితో అమ్మ.. “నేనేమన్న? మీ ఇష్టం!” అనేది. అలాగని ఎప్పుడూ మేమే ఇచ్చేవాళ్లమని కాదు. చాలామంది ఆసాములు, రైతు కుటుంబాల్లో స్త్రీలు కూడా.. “ఇగోండి దొర్సానీ! మా పెరట్ల ఆనిక్కాయలు బగ్గ కాశినయి” అంటూ సొరకాయలో, చిక్కుడు, బీర, బెండ, పొట్ల.. ఇలా ఎన్నో కూరగాయలు తెచ్చిపెట్టేవారు. మగవాళ్లయితే మక్క కంకులో, పచ్చి పల్లికాయనో తెచ్చి పెట్టేవారు. వ్యవసాయం, బర్రెల పెంపకం లేని కొందరిళ్లల్లో ఆడవాళ్లు.. బియ్యం కడిగిన పసిగడుగు తెచ్చి మా పశువుల కొట్టంలో కుడితి గోలెంలో పోసి పోయేవారు. “మీ బర్రెలు మంచిగ పాలిస్తె మాకింత సల్ల దొరుకుతది” అంటూ. అలా ఇచ్చి పుచ్చుకోవడం ఊరిలో ఎక్కువగా ఉండేది.

